రైతు బాంధవుడు సీఎం కేసీఆర్

- కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన బీఆర్ఎస్ నాయకులు, రైతులు

ఇచ్చోడ: సీఎం కేసీఆర్ రైతు బాంధవుడని బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఏనుగు కృష్ణారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. రైతుల సంక్షేమం కోసం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. కార్యక్రమంలో మెహరాజ్ అహ్మద్, సుభాష్‌పటేల్, ముస్తాఫా, వెంకటేశ్, రాథోడ్ ప్రవీణ్, భాస్కర్, అర్గుల గణేశ్ పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్: మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ కానిందే రాజారాం ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో పరచ సాయన్న, లక్ష్మణ్, చంద్రశేఖర్, సాయిచైతన్య, మహబూబ్, ప్రభు, అంకుష్, ప్రకాష్, నాగోరావ్, ఊషన్న పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పని చేస్తోందని, ఇచ్చిన హామీ ప్రకారం రుణమాఫీ చేయడం జరిగిందని ఎంపీపీ పోటే శోభాబాయి అన్నారు. గురువారం రైతులతో కలిసి మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ ఎదుట సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మారుతి డోంగ్రె, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ అంజద్, సర్పంచ్ జాదవ్ లక్కన్, కోవ రాజేశ్వర్, కనక తుకారం, సుఫీయన్, బాబు ముండే పాల్గొన్నారు.

నేరడిగొండ: ఇచ్చిన మాట ప్రకారం సీఎం కేసీఆర్ రుణమాఫీ చేశారని జెడ్పీటీసీ అనిల్ జాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద రైతులతో కలిసి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రాథోడ్ సజన్, వైస్ ఎంపీపీ మహేందర్ రెడ్డి, మండల కన్వీనర్ శివారెడ్డి, దేవేందర్ రెడ్డి, సాబ్లే నానక్ సింగ్, గాదె శంకర్, జహీర్, గులాబ్ సింగ్, గజానంద్, ఫయ్యాజ్, వెంకట్‌రావు, ప్రతాప్ పాల్గొన్నారు. అలాగే కుమారి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో పీఏసీఎస్ చైర్మన్ మందుల రమేశ్ కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.



బోథ్: పత్తిచేనులో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎంపీపీ శ్రీనివాస్, రైతులు

ఉట్నూర్‌రూరల్: మండలంలోని మత్తడిగూడ రైతులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ యశోద మోతీరాం, మండల ప్రధాన కార్యదర్శి సెద్మకి సీతారాం, రైతులు పాల్గొన్నారు.

బోథ్: మండలంలోని పిప్పల్‌ధరిలో ఎంపీపీ తుల శ్రీనివాస్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డిల ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. రైతులు సీఎం కేసీఆర్ ఫొటో మాస్కులు ధరించారు. రైతులకు స్వీట్లు పంచి పెట్టారు. సొనాలలో క్షీరాభిషేకం చేశారు. ఆయా కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీ లింబాజీ, వైస్ ఎంపీపీ లింబాజీ, తాహెర్ బిన్ సలాం, సర్పంచ్ సురేందర్, లోలపు పోశెట్టి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సిరికొండ: రైతు సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యమని మాజీ ఎంపీ గోడం నగేశ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం వద్ద సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్, పెంటన్న, ఎక్బాల్, చందు, రోహిదాస్ పాల్గొన్నారు.

జైనథ్: మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై బీఆర్ఎస్ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. గురువారం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, వైస్ ఎంపీపీ సావాపూరే విజయ్ కుమార్, తుమ్మల వెంకట్ రెడ్డి, సర్పన్ లింగారెడ్డి, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

తలమడుగు: సీఎం కేసీఆర్ రుణమాఫీ చేస్తున్నట్లు ప్రకటించడంతో మండలంలోని సుంకిడి గ్రామంలో బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మండల కన్వీనర్ తోట వెంకటేశ్, బోథ్ నియోజకవర్గ అధికార ప్రతినిధి మొట్టె కిరణ్ కుమార్, గోక జీవన్ రెడ్డి, కాటిపెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఝరి పీఏసీఎస్ చైర్మన్ వెల్మ శ్రీనివాస్ రెడ్డి, మగ్గిడి ప్రకాశ్, రాంబాయి, సర్పంచ్‌లు మహేందర్ యాదవ్, ఆనంద్, కంది నర్సింహులు, రమేశ్ రెడ్డి, గోపాల్, కిష్టన్న పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌రూరల్: రైతుల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని రైతుబంధు జిల్లా అధ్యక్షుడు రొకండ్ల రమేశ్ అన్నారు. గురువారం మావల మండలంలోని వాఘాపూర్‌లో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే జోగు రామన్న చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నల్ల రాజేశ్వర్, ఏవన్, రాజన్న, గోవర్ధన్ రెడ్డి, నారాయణ, అశోక్, గంగుల కిరణ్, విజయ్, అభిమాన్, అజీమ్ ఖాన్, సుధీర్, సంతోశ్, ఉమాకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.



నేరడిగొండ: సంబురాలు జరుపుకొంటున్న నేతలు



సిరికొండలో..



ఇచ్చోడ: క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

సమస్యలు పరిష్కరించాలి

ఆదిలాబాద్‌అర్బన్: అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.విలాస్ డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ అనుబంధ యూనియన్ నాయకులతో కలిసి గురువారం బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు ఇంటికీ వెళ్లి సమస్యలు విన్నవించారు. ప్రభుత్వం 14 రకాల రికార్డులు, ఆన్‌లైన్ సేవలు, బీఎల్‌వో డ్యూటీ చేయించుకుంటూ చాలీచాలని వేతనాలు అందిస్తోందన్నారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్, వందన, జంగుబాయి, సరిత, సుమిత్ర పాల్గొన్నారు.

ధైర్యంగా ముందుకెళ్లాలి

ఉట్నూర్‌రూరల్: విద్యార్థినులు ధైర్యంగా ముందుకెళ్లాలని షీటీం సభ్యులు కమల్, భాగ్యశ్రీలు అన్నారు. గురువారం ఉట్నూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో అవగాహన కల్పించారు. అత్యవసర సమయంలో 100కు డయల్ చేయాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

మావల తహసీల్దార్‌గా ఆరిఫా సుల్తానా

ఆదిలాబాద్‌రూరల్: మావల మండల తహసీల్దార్‌గా ఆరిఫా సుల్తానా గురువారం బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. బదిలీపై వెళ్తున్న తహసీల్దార్ ఇమ్రాన్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్, ఆర్ఐ హన్మంత్ రావు, వినోద్, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు

కైలాస్‌నగర్: రామకృష్ణ సేవా సమితి జిల్లాశాఖ ఆధ్వర్యంలో గురువారం 'కాల్ టూ ది నేషన్' అనే అంశంపై విద్యార్థులకు పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో వ్యాసరచన పోటీలు పరీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ఆర్ట్స్, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ జగం అనితారావు హాజరై పరీక్ష ప్రశ్న పత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భూమన్న, కోరెడ్డి లెనిన్, పాఠశాల కరస్పాండెంట్ అల్లూరి శోభారెడ్డి, ప్రిన్సిపాల్ జీవన్‌రెడ్డి పాల్గొన్నారు.

క్లుప్తంగా

బాధితులను ఆదుకుంటాం

ఆదిలాబాద్‌రూరల్: వరదలతో నష్టపోయిన బాధితులను అన్నివిధాలుగా ఆదుకుంటామని ఎంపీపీ గంద్రత్ రమేశ్ అన్నారు. మండలంలోని చించుఘాట్ గ్రామంలో వరద ముంపుతో నష్టపోయిన 32 మందికి గురువారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్యాం రావ్, డీసీసీబీ డైరెక్టర్ పరమేశ్వర్, ఆత్మ కమిటీ చైర్మన్ జిట్ట రమేశ్, బొమ్మకంటి రమేశ్, నాయకులు ప్రహ్లాద్, సెవ్వ జగదీష్, కనక రమణ, గంగయ్య, ఆర్ఐ శకుంతల పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

ఆదిలాబాద్‌రూరల్: ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని గిరిజన సంక్షేమ శాఖ ఐటీడీఏ డీడీ దిలీప్ కుమార్ సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కొలాం ఆశ్రమ పాఠశాలలో అధికారులు, వంట పనిచేసే వారు, కామాటీలకు ఏర్పాటు చేసిన కార్యశాలను ప్రారంభించారు. వంట చేసేటప్పుడు పాత్రలు, కూరగాయలు, బియ్యంను శుభ్రంగా కడగాలన్నారు. కార్యక్రమంలో ఏటీడీవో నిహారిక, జిల్లా గిరిజన క్రీడల అధికారి కోరెడ్డి పార్థసారథి, ప్రధానోపాధ్యాయుడు నారాయణ రావు, తదితరులు పాల్గొన్నారు.

బోథ్‌ను డివిజన్ చేయాల్సిందే

బోథ్: బోథ్ డివిజన్ ఉద్యమం తీవ్రతరంగా మారుతోంది. గురువారం బోథ్ డివిజన్ సాధన సమితి సభ్యులు గ్రామాల్లో తిరిగి డివిజన్‌గా ఏర్పడితే కలిగే ఉపయోగాల గురించి వివరించారు. మర్లపెల్లి, బాబెరతండా, నిగినితో పాటు పలు గ్రామాలో పర్యటించారు. గ్రామ పంచాయతీల్లో డివిజన్‌గా చేయాలని తీర్మానం చేయాలని కోరారు. కరపత్రాలు అందజేశారు. దీక్షలో ఎలక్ట్రీషియన్, ప్లంబర్ అసోసియేషన్ సభ్యులు కూర్చున్నారు. వీరికి బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికారి ప్రతినిధి సాకటి దశరథ్ మద్దతు తెలిపారు.

'ఏకపక్షంగా వ్యవహరిస్తున్న మున్సిపల్ కమిషనర్'



మాట్లాడుతున్న సుహాసినిరెడ్డి

ఆదిలాబాద్: ఆదిలాబాద్ మున్సిపాలిటీ కమిషనర్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చిట్యాల సుహాసినిరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆమె నివాసంలో గురువారం మాట్లాడారు. మున్సిపల్ కమిషనర్ అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పట్టణంలోని ఇందిరమ్మ కాలనీకి వెళ్లే దారిలో పశు వధ శాల వలన కాలనీవాసులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని. వేరే చోటికి తరలిస్తామని కమిషనర్ హామీ ఇచ్చి, ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. కలెక్టర్ ఆదేశాలను కూడా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. సమావేశంలో కాలనీవాసులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

పోరాటంతోనే సమస్యలు పరిష్కారం

ఆదిలాబాద్‌టౌన్: ఐక్య పోరాటంతోనే సమస్యలు పరిష్కరించుకోవచ్చని టీయూడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు మేడపట్ల సురేశ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని టీఎన్‌జీవోస్ సంఘ భవనంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఇళ్ల స్థలాలు కేటాయించడంతో పాటు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జర్నలిస్టులు దేవేందర్, మోయిజ్, వెంకటేశ్, బేగ్, సింహాచలం, అరుణ్, రామన్న, అజయ్, అస్మత్, మహేష్, దీపక్, తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి

బేల: డిగ్రీ ప్రవేశాలకు ఆన్‌లైన్ (దోస్త్) విధానంలో ప్రభుత్వం మరో అవకాశం కల్పించిందని ఈనెల 7నుంచి 12లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కీర్తన డిగ్రీ కళాశాల బేల ప్రిన్సిపాల్ వరప్రసాద్ రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీలో అడ్మిషన్ తీసుకోని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఒక గ్రూపు నుంచి మరో గ్రూపుకు మారేందుకు ఈనెల 4వరకు అవకాశం ఉందన్నారు.

'తొలిమెట్టు' విజయవంతం చేయండి

ఇచ్చోడ: తొలిమెట్టు కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని సెక్టోరియల్ అధికారి కంటి నర్సయ్య, సుజాతఖాన్‌లు కోరారు. గురువారం మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాల్లో నిర్వహించిన తొలిమెట్టు ఉపాధ్యాయ శిక్షణ శిబిరంలో పాల్గొని మాట్లాడారు. శిక్షణకు ప్రతిఒక్కరూ హాజరు కావాలని, నేర్చుకున్న అంశాలను పాఠశాల్లో పకడ్బందీగా అమలు చేయలన్నారు. మొదటి రోజు ఇచ్చోడ, సిరికొండ మండలాల ఉపాధ్యాయులు పాల్గొనగా.. నోడల్ అధికారి రామేశ్వర్, ఎంఈవో ఉదయ్‌రావు, ఉదయ్ శ్రీలు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణకు కృషి

ఇచ్చోడ: నులిపురుగు నివారణ కోసం వైద్య ఆరోగ్య శాఖ కృషి చేస్తోందని ఇచ్చోడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారా సాగర్ అన్నారు. గురువారం మండల కేంద్రలోని గిరిజన గురుకుల బాలుర పాఠశాలల్లో విద్యార్థులకు నులిపురుగు నివారణ మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రాథోడ్ కైలాస్, తదితరులు పాల్గొన్నారు.

నార్నూర్: అంగన్‌వాడీ కేంద్రంతో పాటు పాఠశాలలో చదివే విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేసినట్లు పీహెచ్‌సీ వైద్యాధికారి రాంబాబు తెలిపారు. గురువారం జామ్‌డా, నార్నూర్, మాన్యాపూర్, తాడిహత్నూర్, భీంపూర్ ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఈ నాందేవ్ చౌహాన్, హెల్త్ సూపర్‌వైజర్ చరణ్‌దాస్ పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌టౌన్: పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉండవచ్చని ఖుర్షీద్‌నగర్ యూపీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ సుబోధ్ కుమార్ అన్నారు. గురువారం సుందరయ్యనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ రాధ, ఖుర్షీద్‌నగర్ యూపీహెచ్‌సీ కోఆర్డినేటర్ ప్రశాంత్ దేశ్‌పాండే, ఏఎన్ఎం తులసి, ఆశ కార్యకర్త రాజున పాల్గొన్నారు.

బేల: విద్యార్థులకు నులిపురుగు నివారణ మాత్రలు వేయించాలని బేల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వంశీకృష్ణ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి గేడాం నవీన, మెడికల్ సూపర్‌వైజర్ రాజుబాయి, హెల్త్ అసిస్టెంట్ బాసిద్, ఏఎన్ఎం స్వర్ణలత, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



విద్యార్థికి మాత్ర వేస్తున్న వైద్యాధికారి

బోథ్: మండలంలోని పాఠశాలల్లో గురువారం ఆల్బోండజల్ మాత్రలు పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ పాఠశాల విద్యార్థులకు ప్రిన్సిపాల్ స్వర్ణలత నులిపురుగుల మాత్రలు వేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రవి కుమార్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇచ్చోడ: మండలంలోని జామిడి అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం నులిపురుగు మాత్రలు పంపిణీ చేశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఉమారాణి మాట్లాడుతూ.. మాత్రల వల్ల రక్తహీనత, లోపహీనత తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



మాత్రలు వేస్తున్న మెడికల్ ఆఫీసర్ సుబోధ్ కుమార్

ఇంద్రవెల్లి: ఆల్బెండజోల్ మాత్రలను 1 నుండి 19 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ తీసుకోవాలని జెడ్పీటీసీ ఆర్క పుష్పలత అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు శ్రీకాంత్, ప్రధానోపాధ్యాయుడు గోపాల్‌సింగ్‌తిలక్, హెల్త్ సుపర్‌వైజర్ జ్యోతి, శ్రీనివాస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నేరడిగొండ: పరిసరాల పరిశుభ్రత పాటించాలని నేరడిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రాజు రాథోడ్ అన్నారు. నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండలంలోని బుగ్గారం(బి) గ్రామంలో గల టీటీడబ్ల్యూఆర్‌జేసీ పాఠశాల విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు వేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

'జీపీ కార్మికులపై ప్రభుత్వ వివక్ష'

ఇచ్చోడ: బీఆర్ఎస్ ప్రభుత్వం పంచాయతీ కార్మికులపై వివక్ష చూపుతుందని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ అరెల్లి మల్లేశ్ ఆరోపించారు. గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట కార్మికులు చేస్తున్న సమ్మెలో పాల్గొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కోకన్వీనర్ పాలేపు గణేశ్, బరుకుంట సుభాష్, చిట్టి రవి, దుబాక చందు, పసుల శ్రీకాంత్ పాల్గొన్నారు.

వినూత్న నిరసన

బోథ్: గత 29 రోజులుగా సమ్మెల చేస్తున్నా.. ప్రభుత్వం స్పందించకపోవడంతో గురువారం పంచాయతీ కార్మికులు వినూత్న నిరసన చేపట్టారు. చావు డప్పుల మధ్య నృత్యాలు చేసి, ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్, కుమురం భీం, శివాజీ, గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్, మానాజీ మద్దతు తెలిపారు.



మాట్లాడుతున్న అరెల్లి మల్లేశ్

'ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలి'

కైలాస్‌నగర్: దివ్యాంగులకు ప్రత్యేక జాతీయ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని అఖిల భారత దివ్యాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరావు డిమాండ్ చేశారు. గురువారం ఢిల్లీలో సంఘం నేతలు కేంద్ర మంత్రి రాందాస్ అతవాలే, శోభ, ఎంపీలు బండి సంజయ్, సోయం బాపురావులను కలిసి వినతిపత్రాలు అందజేశారు. దేశంలో సుమారు 8 శాతం మంది దివ్యాంగులు ఉన్నారని, వారికి దక్కల్సిన రిజర్వేషన్లు రాజకీయ పార్టీలు కల్పించడం లేదన్నారు. దివ్యాంగులందరికీ ఓటుహక్కు ఉన్నట్లుగానే దామాషా ప్రకారంగా రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రహ్లాద్ రాథోడ్, బావునే నగేశ్, ముత్యాల సురేశ్, ఉగ్గే నానయ్య, నరేందర్, రపాక సురేశ్ పాల్గొన్నారు.

'రైతులను వెంటనే ఆదుకోవాలి'

ఆదిలాబాద్‌రూరల్: వరదలతో నష్టపోయిన రైతులను, ఇళ్లు కూలిపోయిన బాధితులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని అఖిల పక్ష రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని బూర్నూర్ గ్రామాన్ని సందర్శించారు. పంట పొలాల్లో ఇసుక మేటలు వేయడంతో వ్యవసాయ భూములు పనికి రాకుండా పోయాయన్నారు. వర్షానికి ఇళ్ల గోడలు కూలి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. సర్వే చేయించి నష్టపరిహారం అందజేసి అండగా నిలువాలన్నారు. కార్యక్రమంలో బండి దత్తాత్రి, చిలుక దేవిదాస్, కొండ రమేశ్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

నేరడిగొండ: బోథ్ నియోజకవర్గంలో భారీ వర్షాల కారణంగా నష్టపోయిన బాధితులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఏఐసీసీ సభ్యుడు నరేష్ జాదవ్ డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని గుత్పాల పరిసర గ్రామాల్లో దెబ్బతిన్న పంటలు, కోతకు గురైన భూములు, ఇళ్లను పరిశీలించారు. ఎకరాకు రూ.50 వేలు చెల్లించాలన్నారు. ఆయన వెంట ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు వసంత్ రావు జాదవ్, సర్పంచ్ రవి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నాగ్‌నాథ్ అప్పా, ఆసిఫ్ ఖాన్, భోజన్న, హైమద్ ఖాన్ పాల్గొన్నారు.



ఇళ్లను పరిశీలిస్తున్న నాయకులు

బోథ్: పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గొర్ల రాజు యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో మాట్లాడారు. దెబ్బతిన్న పంటలకు రూ. 30 వేలు, వంద శాతం సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులు కట్టిన వడ్డీని తిరిగి చెల్లించాలన్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

సిరికొండ: తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శారద అన్నారు. గురువారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం 1లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. బిడ్డ ఎదుగుదలకు తల్లిపాలు ఎంతో ఉపయోగంగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఓరగంట నర్మాదా, అంగన్‌వాడీ టీచర్లు రాణి, సుప్రియ పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్: మండలంలోని దేగామ గ్రామంలో గురువారం అంగన్‌వాడీ సూపర్‌వైజర్ విమల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలు తాగించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ దుర్వ లక్ష్మణ్, వైస్ ఎంపీపీ పోరెడ్డి శ్రీనివాస్, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

శిశువుకు ముర్రుపాలు తాగించాలి

తాంసి: పుట్టిన శిశువుకు గంటలోపు తల్లి ముర్రుపాలు తాగించాలని ఏసీడీపీవో నర్సమ్మ అన్నారు. తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని గురువారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మహిళలకు, గర్భిణులకు అవగాహన కల్పించారు. పోషకాహారం తీసుకున్నప్పుడే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా పుడుతారని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణ, అంగన్‌వాడీ టీచర్లు సరితారెడ్డి, రూప, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న ఏసీడీపీవో నర్సమ్మ

సమాచారం

బాధ్యతలు చేపట్టిన ఎస్సై

బజార్‌హత్నూర్: మండలంలోని పోలీస్‌స్టేషన్‌లో నూతన ఎస్సైగా బి.నరేష్ గురువారం బాధ్యతలు చేపట్టారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తానని, అసాంఘిక కార్యకలాపలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇక్కడ విధులు నిర్వర్తించిన సందీప్ బైంసా పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయ్యారు.

ట్రాఫిక్ సీఐ బాధ్యతలు స్వీకరణ

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ ట్రాఫిక్ సీఐగా ప్రణయ్ కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సీఐగా పనిచేసిన అశోక్ టూటౌన్‌కు బదిలీ కావడంతో గతకొన్ని రోజులుగా ఈ పోస్టు ఖాళీగా ఉంది. నిజామాబాద్ నుంచి బదిలీపై వచ్చిన ప్రణయ్‌కుమార్ సీఐగా బాధ్యతలు చేపట్టారు.

పారిశుధ్య పనులు చేపట్టాలి

బజార్‌హత్నూర్: గ్రామాల్లో అదనపు కూలీలతో పారిశుధ్య పనులు చేపట్టాలని ఎంపీడీవో చౌహాన్ రాధ అన్నారు. గురువారం మండలంలోని యేసాపూర్ గ్రామంలో ఇటీవల భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను పరిశీలించారు. డ్రెయినేజీల్లో పూడిక తొలగించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీవో మహేందర్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన ఎస్సై

ఆదిలాబాద్‌టౌన్: జైనథ్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన వీ పురుషోత్తం గురువారం జిల్లా కేంద్రంలో ఎస్పీ డీ ఉదయ్‌కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. సీసీ దుర్గం శ్రీనివాస్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ కష్టమూర్తి, ఎస్సై అన్వర్ ఉల్ హక్ తదితరులున్నారు.

అన్నదానం

ఆదిలాబాద్‌టౌన్: జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆవరణలోని సత్యసాయి నిత్యాన్నదాన కేంద్రంలో గురువారం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. డెయిరీ మాజీ చైర్మన్ లోక భూమారెడ్డి తల్లి దేవుబాయి స్మారకార్థం అన్నదానం నిర్వహించారు.

మొక్కలు నాటి పరిరక్షించాలి

నేరడిగొండ: ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పరిరక్షించాలని ఎంపీడీవో అబ్దుల్ సమద్ అన్నారు. గురువారం మండలంలోని సవర్గాం గ్రామ పంచాయతీని సందర్శించారు. నర్సరీలోని మొక్కలను గ్రామస్తులకు పంపిణీ చేశారు. మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కల్యాణి మహేందర్, పంచాయితీ సెక్రెటరీ శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం

తలమడుగు: బదిలీపై మంచిర్యాల్ జిల్లాకి వెళ్తున్న తాహసీల్దార్ వనజా రెడ్డిని జెడ్పీటీసీ గోక గణేశ్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వెంకన్న యాదవ్, సహకార సంఘ ఉపాధ్యక్షుడు పద్మాకర్ రెడ్డి, ప్రేమేందర్ రెడ్డిలు గురువారం సన్మానించారు.

పరామర్శ

తలమడుగు: మండల కేంద్రానికి చెందిన ఎంపీటీసీ చంటి మత్యమూర్తి ఇటీవల మృతి చెందగా.. విషయం తెలుసుకున్న నేరడిగొండ జెడ్పీటీసీ అనిల్ జాదవ్, తలమడుగు జెడ్పీటీసీ గోక గణేశ్‌రెడ్డి గురువారం కుటుంబసభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.

సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే విఫలం

సిరికొండ: ఖానాపూర్ నియోజకవర్గ సమస్యలు పరిష్కారంలో ఎమ్మెల్యే రేఖానాయక్ విఫలమైందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జు మండిపడ్డారు. గురువారం మండల కేంద్రంలో పర్యటించారు. ఎమ్మెల్యేకు కమీషన్లు తప్పా.. అభివృద్ధిని పట్టించుకోవడం లేదని విమర్శించారు. వాయిపేట్‌లో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ ఇమామ్, రంజాన్, బోద్దు నవీన్, తారాసింగ్, తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ సమస్యలపై స్పందించాలి

బేల: ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న, మిషన్ భగీరథ, గ్రామీణ నీటి పారుదల శాఖ అధికారులు మిషన్ భగీరథ సమస్యలపై స్పందించాలని యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి సామ రూపేష్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. జైనథ్ మండలంలోని తర్నం వంతెన వద్ద భగీరథ్ పైప్‌లైన్ కొట్టుకుపోవడంతో ప్రజలకు 25 రోజుల నుంచి నీరు సరఫరా కావడం లేదన్నారు. సమావేశంలో మాజీ జెడ్పీటీసీ నాక్లే రాందాస్, దేవ్‌తాళే విఠల్, ఎండీ అఖిల్, గోడే అవినాష్, తాక్రే విపిన్, మడావి చంద్రకాంత్, బాపురావు పాల్గొన్నారు.

మహిళపై కేసు

ఆదిలాబాద్‌రూరల్: మండలంలోని బంగారుగూడలో గుడుంబా విక్రయిస్తున్న మహిళపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ముజాహిద్ తెలిపారు. ఆమె వద్ద నుంచి ఐదు లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఆదిలాబాద్‌టౌన్: రైతు సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పాలన సాగిస్తున్నారని ఆదిలాబాద్ మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. బాణసంచాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. రైతు బంధు సమితి అధ్యక్షుడు రోకండ్ల రమేశ్, ఎంపీపీ గంద్రత్ రమేశ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అలాల్ అజయ్, నాయకులు మెట్టు ప్రహ్లాద్, దాసరి రమేశ్, సెవ్వ జగదీష్, కుమ్ర రాజు పాల్గొన్నారు.



క్షీరాభిషేకం చేస్తున్న మున్సిపల్ చైర్మన్